RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 116 | పేజీలు : 4 | గురువారం 29 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



ఏపీలో పెట్టుబడులకు చైనా సంస్థ ఆసక్తి.. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్

ఎంపీటీసీ ఏకగ్రీవాల్లో కూటమి ప్రభంజనం



పులివెందులలో క్లీన్‌స్వీప్

స్థానిక పోరులో అధికార కూటమికి భారీ ఆధిక్యం

రాష్ట్రవ్యాప్తంగా 2,043 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

ఏకగ్రీవాల్లో 95 శాతం స్థానాలు కూటమి కైవసం

జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో వైసీపీకి చుక్కెదురు

ఏకగ్రీవాలతోనే 130 మండల పరిషత్‌లు కూటమి ఖాతాలో



తిరుమలలో నీటి కొరత లేదు

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- తిరుమలలో 150 రోజులకు సరిపడా నీటి నిల్వలు
- వర్షాలు ఆలస్యమైనా ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు
- డ్యామ్‌లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- నీటి భద్రతకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడి
- సీఎం చంద్రబాబు దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు వెల్లడి

రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి

- పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- ఎన్డీఏ రెబల్ అభ్యర్థులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశం
- అభ్యర్థులను కాకుండా ఎన్డీఏను చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



అమరావతి

పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల - మిగతా 3లో



బ్యాలెట్ ద్వారా బీజేపీకి బుల్లెట్ దింపాం

ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్ నాగ్‌పూర్‌లోనే బీజేపీని ఓడించామన్న మహేశ్ గౌడ్

మోదీ నియోజకవర్గం వారణాసిలోనూ బీజేపీ ఓటమి పాలైందని వెల్లడి

ధైర్యముంటే మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని సవాల్

రాబోయే ఎన్నికల్లో బీజేపీకి వంద సీట్లు కూడా రావని జోస్యం



అమిత్ షా రాకతో మారుతున్న ప్లాన్!

- బీజేపీ మహా పాదయాత్ర ట్యాంక్‌బండ్‌పై కాదా?
- నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ మహా పాదయాత్ర
- అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు
- ట్యాంక్‌బండ్ మార్గంపై పునరాలోచన
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిశీలన
- పాదయాత్రతో పాటు భారీ సభకు యోచన



హైదరాబాద్

హైదరాబాద్‌లో నవంబర్ 2న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రకు సంబంధించి పార్టీ కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. తొలుత ట్యాంక్‌బండ్ నుంచి పాదయాత్ర చేపట్టాలని భావించినప్పటికీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతుండటంతో రూట్‌ను మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. భద్రతా ఏర్పాట్లు, పరిపాలనాపరమైన అంశాలతో పాటు భారీగా కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అమిత్ షా పాల్గొనే ఈ కార్యక్రమానికి భారీగా జనసమీకరణ చేయాలని బీజేపీ భావిస్తోంది. పాదయాత్రతో పాటు చివర్లో భారీ బహిరంగ సభ నిర్వహించే ఆలోచనలోనూ ఉంది. ఈ నేపథ్యంలో సభకు అనువైన ప్రాంతంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను పార్టీ ముఖ్య నేతలు పరిశీలించినట్లు సమాచారం. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడమే లక్ష్యంగా బీజేపీ ఈ మహా పాదయాత్రను నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, విపక్షాల ఆరోపణలకు - మిగతా 3లో



నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

రామ్‌లీలా మైదానంలో భారీ కార్యక్రమం

నిరసన వాయిదా ఉండదన్న మల్లికార్జున ఖర్గే

ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ

పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యమన్న రాహుల్ గాంధీ

నవంబర్ 1 నుంచి కీలక మార్పులు

- గ్యాస్ ధరలు, పెన్షన్, ఐటీఆర్ విషయంలో ఏం జరగబోతోంది?
- 80 ఏళ్లలోపు అర్హులైన పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ ప్రారంభం
- ఆడిట్ వర్తించే నిర్దిష్ట పన్ను చెల్లింపుదారులకు ఐటీఆర్ గడువు నవంబర్ 21 వరకు పొడిగింపు
- నవంబర్ 1 ఎల్‌పీజీ ధరలపై అక్టోబర్ 29 నాటికి అధికారిక ప్రకటన లేదు
- ఇంకా రాని వికలాంగుల పెన్షన్ సంస్కరణలకు కొత్త అమలు మార్గదర్శకాలు

నేను అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు..

కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ

గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన

రేవంత్ రెడ్డి క్యాబినెట్ నుంచి తొలగించిన తర్వాత ఈ పరిణామం

కొండా దంపతులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలకు బలం



సీమ వార్త సాయంకాలం

గురువారం 29 అక్టోబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

ప్రగతి శీనా సతీమణి మృతి.
నివాళులు అర్పించిన మంత్రి సవితమ్మ

పెనుగొండ అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం.



పెనుగొండ పట్టణంలోని ప్రగతి స్కూల్ మరియు గ్లోబల్ జెన్ విద్యాసంస్థల అధినేత ప్రగతి శ్రీనివాసులు భార్య వాణి ఆకస్మికంగా మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మంత్రి సవితమ్మ శ్రీనివాసులు ఇంటికి చేరుకుని పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతురాలు వాని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి
.....జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.





అనంతపురం, అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం.

మున్సిపాలిటీ ఎన్నికల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పలు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద ఏవిధమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, తహసిల్దార్ పుణ్యవతి, ఎలక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

మీది అరాచకం.. మాది అభివృద్ధి..!!

.....మాది అభివృద్ధి మార్క్.. వైసీపీ వాళ్లది అరాచకం
....స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు అన్నది ప్రజలే నిర్ణయిస్తారు
....ఆత్మకూరు మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
....ఒక్క ఆత్మకూరు మండలంలోనే రూ.80కోట్లతో అభివృద్ధి చేశామన్న సునీత
....ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ ఎంపీటీసీలు









ఆత్మకూరు అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం.

కూటమి ప్రభుత్వానిది అభివృద్ధి మార్క్ పాలన అయితే.. వైసీపీది అరాచక పాలన అని.. ఏ పార్టీకి ఓటు వేయాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆత్మకూరు మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమెల్యే సునీతకు కాలనీల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెండేళ్లుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు మండలం ప్రజలు తనకు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించారన్నారు. ఈ రెండేన్నరేళ్ల కాలంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలోనూ నిరంతరాయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్లు పూర్తి చేశామన్నారు. ఒక్క ఆత్మకూరు మండలంలోనే ఈ రెండేళ్లలో ?80 కోట్లకు పైగా నిధులతో అంతర్గత రోడ్లు, బి.టి రోడ్లు, వాటర్ ప్లాంట్లు, సచివాలయాలు మరియు విద్యుత్ సబ్‌స్టేషన్లను నిర్మించామన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ మరియు స్త్రీ నిధి కింద ఆత్మకూరు పంచాయతీలోనే రూ.12.71 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలో రోడ్డు కనెక్టివిటీ బలోపేతం కోసం 200కోట్లు వెచ్చించామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా 'అన్నదాత సుఖీభవ' కింద రూ.136 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల సబ్సిడీ కోసం రూ.68 కోట్లు పంపిణీ చేశారమన్నారు. విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ 'తల్లికి వందనం' పథకానికి రూ.110 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండల జూకో పథకానికి రూ.?35 కోట్లు నిధులు కేటాయించినట్లు వివరించారు. నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన కోసం రూ. 330 కోట్లతో రేమాండ్స్ పరిశ్రమను, రూ.109 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు, రామగిరిలో 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మరింత ప్రగతి జరగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.


ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ ఎంపీటీసీలు

కనగానపల్లి మండలానికి చెందిన ఏకగ్రీవ ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసారు. నియోజకవర్గ వ్యాప్తంగా 24చోట్ల ఎంపీటీసీలు ఏకగ్రీవం కాగా.. ఇందులో కనగానపల్లి మండలానికి చెందిన వారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. తగరకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాకే స్వాతి, వేపకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్న కుళ్లాయప్ప, కే.ఎన్.పాళ్యం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన జోగి ఆంజనప్పలు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఎంపీటీసీలకు శాలువాలు కప్పి అభినందనలు తెలుపుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో....
విద్యా సంస్థలకు సెలవు.

.... నవంబర్ 04, నవంబర్ 05 మరియు నవంబర్ 07న పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ కలిగిన పాఠశాలలు, కళాశాలలకు సెలవులు.
....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, అక్టోబర్ 29: సీమ వార్త సాయంత్రం.



శ్రీ సత్యసాయి జిల్లాలో 2026 సంవత్సరానికి సంబంధించి జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్ల కోసం పాఠశాలలు, కళాశాలల భవనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, ఆయా విద్యాసంస్థలకు స్థానిక సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జిల్లాలోని జేపీటీసీ ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ జరుగు పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా మరియు పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న పాఠశాలలు, కళాశాలలకు క్రింది తేదీల్లో సెలవులు ప్రకటించడమైనది.

04-11-2026: పోలింగ్‌కు ముందు రోజు, బుధవారం

05-11-2026: పోలింగ్ రోజు, గురువారం 07-11-2026: ఓట్ల లెక్కింపు రోజు, శనివారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు సజావుగా చేపట్టేందుకు, పై తేదీల్లో సంబంధిత పాఠశాలలు, కళాశాలలకు స్థానిక సెలవులు వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

కూటమి ప్రభుత్వానికి ఓటు రూపంలో బుద్ధి చెప్పాలి.
.... వైసిపి సీనియర్ నాయకులు దేశాయ్ శ్రీనివాస్ రెడ్డి.
....వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి నాగజ్యోతి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు....

గోరంట్ల అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని వైసిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం గోరంట్ల మండలంలో బూదిలి పంచాయతీ పరిధిలో బూదిలి తాండ. కాగానపల్లి చిన్నారపల్లి గ్రామాలలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి నాగజ్యోతి చంద్రరెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకులు రవిశంకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం చేపట్టారు. ప్రజా సంక్షేమం.. క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగాలంటే వైయస్సార్ ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులకు నెలకు రూ.3,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, అక్కచెల్లెమ్మలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి నెరవేర్చలేదని ఆరోపించారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్లు అందిస్తామన్న హామీ కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరాశకు గురిచేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు, సంక్షేమ హామీల అమలును దృష్టిలో పెట్టుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే పాలన రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో. బూదిలి మాజీ సర్పంచ్ రామాంజనేయులు శ్రీనివాస్ రెడ్డి రవిశంకర్ రెడ్డి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, హాజరై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.

పోస్టల్ బ్యాలెట్ సవ్యంగా జరగాలి.

అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి.
బుక్కపట్నంలో పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సామగ్రిని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



బుక్కపట్నం, అక్టోబర్, 29: సీమ వార్త సాయంత్రం.

బుక్కపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు ఎన్నికల సామగ్రిని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎంపీడీఓ కార్యాలయంలో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు మరియు ఇతర ఎన్నికల మెటీరియల్‌ను జాయింట్ కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా పక్కాగా రికార్డులు నమోదు చేయాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు.విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు కల్పించాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.స్ట్రాంగ్ రూమ్‌లు, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు మరియు సీసీటీవీ కెమెరాల నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకతతో పూర్తయ్యేలా మండల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వెంకట సుబ్బయ్య,డిప్యూటీ సీఈఓ, తహసీల్దార్,ఎంపీడీవో,రిటర్నింగ్ అధికారులు మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

19వ వార్డులో టీడీపీ అభ్యర్థి అంజినమ్మ ఇంటింటి ప్రచారం

ప్రజలతో మమేకమై ఓట్లు అభ్యర్థిస్తున్న అంజినమ్మ

తాడిపత్రి, అక్టోబర్ 29 సాయంకాలం : తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల ప్రచారం 19వ వార్డులో రసవత్తరంగా సాగుతోంది. టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి అంజినమ్మ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతూ ప్రజల మనసు గెలుచుకుంటున్నారు.

గురువారం నిర్వహించిన ప్రచారంలో వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యంగా రోడ్డు పక్కన చిన్న వ్యాపారాలు చేసుకునే మహిళలను, గృహిణులను నేరుగా కలుసుకున్నారు. వంట చేసుకుంటున్న ఒక మహిళ వద్దే కింద కూర్చొని ఆమె కష్టసుఖాలు అడిగి తెలుసుకుంటూ, టీడీపీ కరపత్రాన్ని అందజేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అంజినమ్మ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆడబిడ్డ నిధి తల్లికి వందనం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాయని వివరించారు. 19వ వార్డు సమస్యలను తాను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనది సామాన్య కుటుంబమని, ప్రజల కష్టాలు తనకు తెలుసునని అన్నారు.

అంజినమ్మ నిరాడంబర ప్రచార శైలికి, ప్రజలతో కలిసిపోయే తత్వానికి వార్డు ప్రజల నుండి, ముఖ్యంగా మహిళా ఓటర్ల నుండి విశేష స్పందన లభిస్తోంది. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

ఆమె వెంట టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు,



అభిమానులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే కళ్యాణదుర్గం సమగ్ర అభివృద్ధి

పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతాం.. అమిలినేని యశ్వంత్

కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 సీమవార్త సాయంకాలం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్ కోరారు. పట్టణంలోని 17, 18, 19వ వార్డుల్లో గురువారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజుతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా యశ్వంత్ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మున్సిపాలిటీలో కూటమి పాలకవర్గం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి





జరగలేదన్నారు. మున్సిపాలిటీలో కూటమి చైర్మన్, కౌన్సిలర్లు ఎన్నికైతే ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించి పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. పట్టణంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు పరిశుభ్రత, రహదారులు, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి కళ్యాణదుర్గాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగింపుగా మరింత ప్రగతి సాధించాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు. కూటమి చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

18వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను కూటమి అభ్యర్థి జూటూరు వెంకటేష్

ధర్మవరం రూరల్ అక్టోబర్ 29 సీమవార్త సాయంకాలం :పట్టణంలోని 18వ వార్డు అభివృద్ధికి తాను సాయి శక్తుల కృషిచేసి అభివృద్ధి బాటలో నడుపుతారని 18వ వార్డు కూటమి అభ్యర్థి జూటూరు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు వార్డులో ఇంటింటా తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ, మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు తాను వార్డు కు కృషి చేస్తారని తెలిపారు. ఇప్పటికే మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, టిడిపి పార్టీ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణం అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. తాగునీరు, చేనేత



కార్మికులకు పెన్షన్, వివిధ ప్రభుత్వ పథకాలను ముమ్ముందు కూడా అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింత భాస్కర, జూటూరు రమణయ్య, గీతా నరసింహ, చంద్ర రోమా, నీలూరి మంజునాథ్, పరిసే విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేత కార్మికులకు...ఉచిత కరెంటు ఇచ్చింది కూటమి ప్రభుత్వమే.

చౌడేశ్వరి కాలనీలో... దేవాంగం శ్రీనివాసులు విస్తృత ప్రచారం.

మద్దతుగా నిలిచిన సొంత సామాజిక వర్గం... వెంట నడిచిన పార్టీ శ్రేణులు.

గోరంట్ల అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం.

గోరంట్ల పట్టణంలోని రెండవ ఎంపిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దేవాంగం శ్రీనివాసులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని చేనేత కార్మికుల నివాసముండే చౌడేశ్వరి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రచారంలో మాజీ ఎంపీపీ నిర్మల విద్యాధరణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇక్కడికి ఎంపీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు జడ్పిటిసి





అభ్యర్థి గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు కోరారు. కూటమి ప్రభుత్వ కృషితోనే ఇటు చేనేత కార్మికులకు అటు పవర్ లూమ్స్ కార్మికులకు ఉచిత కరెంటు లభించిందని అందుకు కృతజ్ఞతగా పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిమ్మల విద్యాధరణి నేత కార్మికులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉమాశంకర్, గిరిధర్ గౌడ్, డీలర్ బొబ్బిలి రామ్మోహన్, బండ మహేష్, కురుబ మల్లికార్జున, గద్దం ప్రభాకర, మునిస్వామి, కసిరెడ్డిపల్లి శంకర, మామిడికాయల హరి, బిగ్ బాస్ రామాంజనేయులు, గౌరపురం శ్రీనివాసులు, హరిజనవాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఫ్యాన్ హోరు.. ప్రతి గ్రామంలో దూసుకెళ్తున్న టీ.నరహరి ప్రచారం

చెరుకూరు, తిమ్మాపురం, లక్కసానిపల్లి, ఉప్పరపల్లిలో బ్రహ్మరథం

రొద్దం, అక్టోబర్ 29 (సీమవార్త) సాయంత్రం.

మండలంలోని పెద్దమంతూరు ఎంపీటీసీ వైసీపీ అభ్యర్థి టీ.నరహరి ప్రచారం పతాక స్థాయికి చేరింది.వైసీపీ సీనియర్ నాయకులు ఎన్.నారాయణ రెడ్డి, కన్వీనర్ తిమ్మయ్య, సి.నారాయణ రెడ్డి, జడ్పీటీసీ అభ్యర్థి కలిపి నాగేంద్ర, కలిపి మాజీ సర్పంచ్ శివరాజు ఆధ్వర్యంలో ఎల్.తిమ్మాపురం, లక్కసానిపల్లి, చెరుకూరు, ఉప్పరపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులను కలిసి ఓటర్లతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో వైసీపీ అభిమానులు, ఓటర్లు నీరాజనాలు పలికి ఘనంగా ఆహ్వానించారు. వైసీపీ యువత పెద్ద ఎత్తున తరలివచ్చింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫ్యాన్ గుర్తుకు మీ పవిత్రమైన ఓటు వేసి ఎంపీటీసీ అభ్యర్థి నరహరిని, జడ్పీటీసీ అభ్యర్థి కలిపి నాగేంద్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరిని గెలిపిస్తే జగనన్నను గెలిపించినట్లేనని ఎన్.నారాయణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్, జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నీలకంఠాపురంలో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి మంజుల తిప్పేస్వామి ఎన్నికల



ప్రచారం మడకశిర అక్టోబర్ 29 సీమ వార్త మండల పరిధిలోని నీలకంఠాపురంలో గురువారం వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి మంజుల తిప్పేస్వామి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. వైయస్సార్సీపి నాయకులు కృష్ణారెడ్డి , శివరాజు, పంచాయతీ అధ్యక్షుడు చాంద్బాషా, పూలు మూర్తి, రామయ్య గౌడ ,నాగేష్, రాము, నీలకంఠాపురం తిప్పేస్వామి, పంచాయతీ మహిళా అధ్యక్షురాలు ముత్తుశ్రీ, ఇతరులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిని ఆత్మీయంగా కలిసిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్



మడకశిర అక్టోబర్ 29 సీమ వార్త స్థానిక ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమ్మల తిప్పయ్య స్వామి వారిని అభినందించడం జరిగింది.

ఓడి చెరువులో ఫ్యాన్ స్పీడు పెరుగుతోంది

వైసిపి ప్రచారానికి పెరుగుతున్న జనాదరణ

జడ్పిటిసి,ఎంపీపి అభ్యర్థులు

రాజునాయుడు, దామోదర్ రెడ్డి, భాగ్యలక్ష్మి




ఓబులదేవరచెరువు (అక్టోబర్29)సీమవార్త సాయంకాలం:ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఒడి చెరువు మండలంలో ఫ్యాన్ స్పీడ్ పెరుగుతోందని వైసిపి అభ్యర్థుల ప్రచారానికి జనాదరణ పెరుగుతోందని జెడ్పిటిసి,ఎంపీటీసీ అభ్యర్థులు రాజు నాయుడు,దామోదర్ రెడ్డి లు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని అల్లాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పగడాలవారిపల్లి, గౌనిపల్లిలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి, ఎంపీటీసీ,ఎంపీపీ అభ్యర్థులు రాజు నాయుడు,కుర్లి దామోదర్ రెడ్డి, ఎన్.భాగ్యలక్ష్మి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గెలుపు తథ్యమన్నారు. గ్రామాల్లో వైసిపికి విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు.ప్రచార సమయంలో ఓటర్లు తమకు ఘన స్వాగతం పలుకుతూ మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారని అన్నారు.టిడిపి ప్రస్తుత పాలనకు ప్రజలు విసిగిపోయారని చంద్రబాబు చెప్పే మోస పూరిత మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఓడి చెరువు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సీట్లు సాధించి ఎంపీటీసీ,జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు, గ్రామప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓటేసి.. అభివృద్ధికి బాటలు వేద్దాం.

వానవోలు, గంగంపల్లి పంచాయతీ గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.

గోరంట్ల అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం.గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ, గంగంపల్లి పంచాయతీ, కూటమి లో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున వానవోలు ఎంపీటీసీ 1అభ్యర్థి లక్ష్మినారాయణ, వానవోలు ఎంపీటీసీ 2ఆదినారాయణప్ప, గంగంపల్లి, ఎంపీటీసీ అభ్యర్థి జితేంద్ర నాయక్ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అదేవిధంగా జడ్పీటీసీ అభ్యర్థి సునేత్ర యాదవ్ గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మీ అమూల్యమైన సైకిల్ గుర్తుకు మరియు గాజు గ్లాస్ గుర్తుకు మీ ఓటు వేసి వేయించి అఖండ మైజారిటీ తో



గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి వేగం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జనసేన మండల అధ్యక్షులు సంతోష్, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

సీమ వార్త సాయంకాలం
గురువారం 29 అక్టోబర్ 2026

ఎంపీటీసీ అభ్యర్థి విజయానికి తీవ్రంగా కృషి చేస్తున్న నాయకులు



మడకశిర అక్టోబర్ 29 సీమ వార్త మండల పరిధిలోని మెలవాయి ఎంపీటీసీగా పోటీ చేస్తున్న నారాయణ గౌడ్ విజయానికి నాయకులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. గురువారం మండల పరిధిలోని మెలవాయి పంచాయతీ లో కుంచితి ఒక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, టిడిపి సీనియర్ నాయకుడు మాలే గౌడ్ అలియాస్ దేవి గౌడ్ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తూ ఎంపీటీసీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

తాడిపత్రిలో ఎర్రజెండా హోరు.. 11వ వార్డులో కృష్ణవేణికి మద్దతుగా జోరుగా ప్రచారం



తాడిపత్రి, అక్టోబర్ 28, సాయంకాలం (సీమ వార్త): తాడిపత్రి పట్టణ 11వ వార్డులో సీపీఐ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం కృష్ణవేణి గెలుపు కోసం ఎర్రజెండా శ్రేణులు నాలుగో రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రచారంలో కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి హాజరై మాట్లాడుతూ.. 11వ వార్డులో సీపీఐ అభ్యర్థి గడ్డం కృష్ణవేణికి కొడవలి గుర్తుపై, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి హెచ్. ఫయాజ్ బాషాకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, మహిళా భరోసా, బీసీలకు పింఛన్, పేదలకు ఇళ్ల స్థలాలు, నిత్యావసర ధరల నియంత్రణ వంటి హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. ఈ ప్రచారంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. పెద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు, రమణ, అబ్రహం, రత్నమయ్య, మహిళా పట్టణ కార్యదర్శి సావిత్రమ్మ, ఓబిరెడ్డి, సుబ్బారెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు కోసం బాబు సైన్యం..

అంబేద్కర్ నగర్ లో హోరెత్తిన ప్రచారం

టీడీపీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



తాడిపత్రి, అక్టోబర్ 29 సాయంకాలం (సీమ వార్త): తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం కోసం బాబు (విజయ బార్) ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. బాబు నాయకత్వంలో టీడీపీ శ్రేణులు పసుపు జెండాలతో, సైకిల్ గుర్తు కండువాలతో వీధుల్లోకి దూసుకొచ్చాయి. బాబు వెంట వందలాది మంది యువత, కార్యకర్తలు కదం తొక్కుతూ ప్రచారంలో పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలు, తాడిపత్రి అభివృద్ధిపై టీడీపీ విజన్ ను బాబు బృందం ప్రజలకు వివరించింది. ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతూ తమ మద్దతు తెలియజేస్తున్నారు. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి తాడిపత్రిని అభివృద్ధి పథంలో నడిపించాలని బాబు ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరమేష్, లచ్చి , రామచంద్ర, రాజు, మారెప్ప యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి డి.హెచ్.పి.ఎస్. సంపూర్ణ మద్దతు

మడకశిరలో వైస్సార్సీపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించిన ఎం.ఆర్. హనుమంతు



మడకశిర అక్టోబర్ 29 సీమ వార్త నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులకు దళిత హక్కుల పరిరక్షణ సమితి డి.హెచ్.పి.ఎస్. సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా డి.హెచ్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.ఆర్. హనుమంతు మడకశిర పట్టణంలోని 3వ వార్డులో వైఎస్సార్‌సీపీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బాబులి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకుని, బాబు విజయానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ, దళితులు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారమే డి.హెచ్.పి.ఎస్. ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు.

సైకిలు, గ్లాస్ తోడుగా... పులేరు పల్లెల్లో ప్రచారం.

ఎంపీపీ ప్రతిపాదిత ఎంపీటీసీ అభ్యర్థి జీనం నరేష్ కు అండగా ప్రచారంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు.

పులేరు ప్రచారంలో పాల్గొన్న జనసేన జడ్పిటిసి నాయకులు.





గోరంట్ల అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం. మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని పులేరు పంచాయతీ పరిధి గ్రామాల్లో కూటమ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ ప్రతిపాదిత అభ్యర్థి వెంకటరమణపల్లి ఎంపిటిసి అభ్యర్థి జీనం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమాలకు మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ప్రచారంలో మండల జనసేన పార్టీ కూటమి బలపరిచిన జడ్పిటిసి అభ్యర్థి భర్త అనిల్ కుమార్ యాదవ్, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు చిలమత్తూరు వెంకటేష్ లు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జీనం నరేష్, జనసేన జడ్పిటిసి అభ్యర్థి పక్షాన నిర్వహించిన ప్రచారంలో హస్తకళ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ తోపాటు స్థానిక పార్టీ నాయకులు మఠం శ్రీనివాసులు, మారెడ్డిపల్లి నరసింహులు, చంద్రారెడ్డి, డిష్ శీన, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, పొగాకు హరి, సుబ్రహ్మణ్యం, లక్ష్మీ నరసప్ప యాదవ్, కొత్తపల్లి నరసింహులు, జనార్దన్ రెడ్డి, ప్రతాప్ నాయుడు తదితరుల నేతృతంలో హరిజనవాడలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కంటే ఈ రెండున్నర ఏళ్ల కాలంలో రెట్టింపు అభివృద్ధి జరిగిందని ప్రజలకు వివరించారు. అనంతరం మారెడ్డి పల్లి గ్రామంలో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కూటమి నాయకులకు స్థానిక ప్రజలు ఆదరణ చూపించారు. ఈ కార్యక్రమంలో వృషభ దేవుడు, రెడ్డి చెరువు కట్ట కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, పెనుగొండ శ్రీరాములు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత ప్రచారం

సోమందేపల్లి అక్టోబర్ 29 సీమ వార్త సాయంకాలం
మండల కేంద్రంలోని 2 వ బ్లాక్ లో వైస్సార్సీపీ అభ్యర్థి నాగరత్నమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును వేయాలని ప్రచారం చేశారు. అదేవిధంగా ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ మీ ఓటు ఫ్యాన్ గుర్తు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.



జోరుగా సాగుతున్న ఫ్యాన్ ప్రచారం

సోమందేపల్లి అక్టోబర్ 29 సీమ వార్త సాయంకాలం
మండల పరిధిలోని చాకర్లపల్లిలో గురువారం ఫ్యాన్ ప్రచారం జోరుగా సాగుతోంది. జడ్పీటీసీ అభ్యర్థి రామక్క, ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులు,5 వ బ్లాక్ అభ్యర్థి ఇంటింటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తు కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వినాయక నగర్లో అలివేలమ్మ ఇంటింటి ప్రచారం.

గోరంట్ల పట్టణంలోని 3 వ.... టిడిపి ఎంపీటీసీ అభ్యర్థికి గెలుపే లక్ష్యంగా ప్రజాధరణ.

పాల్గొన్న స్థానిక ఎన్నికల పరిశీలకులు దేవరకొండ ఉమాశంకర్.



గోరంట్ల అక్టోబర్ 29 సీమ వార్త సాయంత్రం.
గోరంట్ల పట్టణంలోని 3 వ ఎంపీటీసీ టిడిపి అభ్యర్థి అలివేలమ్మ గెలుపే లక్ష్యంగా చేపడుతున్న ఇంటింటి ప్రచారంలో అభ్యర్థికి ప్రజాధరణ లభిస్తుంది. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని వినాయక నగర్ ప్రాంతంలో ఎంపీటీసీ అభ్యర్థి అలివేలమ్మ భర్త శంకర ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి అభ్యర్థి గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అయితే ఇంటింటా అభ్యర్థికి విశేష ఆదరణ లభిస్తూ ఆదరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమం మరియు అభివృద్ధి పై ప్రజలకు వివరిస్తూ చైతన్యపరిచారు. కూటమి అభ్యర్థులు గెలుపుతోనే అభివృద్ధి రెట్టింపు సాధ్యమవుతుందని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం ఎన్నికల పరిశీలకులు దేవరకొండ ఉమాశంకర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డీలర్ రమేష్, మల్లేష్, కడప రామాంజి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి లోవైసీపీ,ఎంపీటీసీ జడ్పిటిసి ప్రచారం

సోమందేపల్లి అక్టోబర్ 29 సీమ వార్త సాయంకాలం
మండల కేంద్రంలోని గుడిపల్లి గ్రామంలో వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి రామక్క, ఎంపీటీసీ అభ్యర్థి అశ్వర్థమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వైసీపీ శ్రేణులు ముమ్మర ప్రచారం చేశారు. బుధవారం రాత్రి గుడిపల్లిలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లని అభ్యర్థించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.



Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881